
## ఊరును ఆగం చేసుకోవద్దు....
## ఓటుతో బాగుచేసుకోవాలి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 11 | డిసెంబరు, 2025 | పేజీలు :08

## దేశంలో పెరుగుతున్న నిత్యావసరాల
# ధరల నియంత్రణేది..?

### లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** దేశవ్యాప్తంగా నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, నాణ్యత నియంత్రణలో లోపాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన వస్తువులు సరైన ధరకే, ప్రమాణాలతో అందేలా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.ధరల పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా నిత్యావసరాలు న్యాయమైన ధరలకు విక్రయించబడుతున్నాయో లేదో కేంద్రం ఎలా పర్యవేక్షిస్తుందో వివరించాలని కోరారు. అలాగే వాణిజ్య దుకాణాల తనిఖీలు, నాణ్యత నియంత్రణ పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టం చేయాలన్నారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార – పౌదుపు పంపిణీ శాఖ సహాయమంత్రి బి.ఎల్. వర్మ సమాధానమిస్తూ— దేశవ్యాప్తంగా 575 కేంద్రాల నుంచి రోజూ 38 కీలక ఆహార పదార్థాల ధరలను సేకరించి ప్రైస్ మానిటరింగ్ సిస్టమ్ యాప్ ద్వారా కేంద్రానికి అప్‌లోడ్ చేస్తున్నట్టు వివరించారు. దీంతో మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను సమయానికి గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్–2006 ప్రకారం ప్రతి న్యాయధరక దుకాణం ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా పొందాలని గుర్తుచేశారు. పరిశుభ్రత, శానిటేషన్‌పై 2011లో రూపొందించిన నియమావళి ప్రకారం దుకాణాలు నిబంధనలు పాటించాల్సిందేనని చెప్పారు. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ప్రాంతీయ కార్యాలయాల సహకారంతో క్రమం తప్పకుండా తనిఖీలు, సర్వేలెన్స్, యాదృచ్ఛిక నమూనాల సేకరణ నిర్వహిస్తూ నాణ్యతను నిర్ధారిస్తోందని మంత్రి చెప్పారు. ప్రజలకు న్యాయమైన ధరలకే సరుకులు, నాణ్యమైన ఆహార పదార్థాలు అందాలంటే పర్యవేక్షణలో పారదర్శకత అవసరమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. కేంద్రం స్పష్టమైన వ్యవస్థలు అమలు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు.

# అభివృద్ధి, సంక్షేమాలకు ప్రభుత్వం పెద్ద పీట



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి ఊరును బాగు చేసుకుంటారో.... వేరే వాళ్లకు ఓటు వేసి ఊరును ఆగం చేసుకుంటారో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.

వివరాలు మెయిన్‌లో...

# పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో కలెక్టర్ పరిశీలన



**ప్రజాపక్షం/కమలాపూర్:**నేడు మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పరిశీలించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా పోలింగ్ సామాగ్రి ప్రక్రియను అడిగి పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంభం కానుందని అందుకు సిబ్బంది ఎన్నికల సంఘం నియమ, నిబంధలను పాటించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియను సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీస్ యంత్రాంగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపిడివో బాబు, ప్రత్యేక అధికారులు, జోనల్ రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సందర్శన

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ ని మిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య బుధవారం సందర్శించారు. హత్నూర మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంగారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డిస్ట్రిబ్యూషన్‌సెంటర్లో పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి వైద్య శిబిరం ,అల్పాహారం, భోజన వసతి షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేసారు. పిఒఒలతో కూడిన బృందాలన్ని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఏలాంటి లోటుపాట్లు గందరగోళానికితావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని చెప్పారు. చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పోలింగ్ అధికారులు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలను సిబ్బందిచేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పని సరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆర్ఒలకు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## కేంద్ర ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

ప్రజాపక్షం/నల్లబెల్లి : గ్రామాలు అభివృద్ధి చెందలంటే కేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమవు తుందని బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అసర వెల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచా రంలో ఇంటింటా బిజెపి బలపర్చిన అభ్యార్ధిని గెలిపించాలని కొరారు . ఈ సందర్భంగా రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు చదువుకున్న యువతకు అవ కాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, బచ్చు వెంకటేశ్వర్లు,యాదగిరి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## గెలుపు దిశగా రాగంపేట కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాపక్షం/ఖానాపూర్ : భవిష్యత్ తరాలకు ఉప యోగపడే విధంగా గ్రామానికి సేవ చేయడానికి ఖానాపురం మండలం రాగంపేట గ్రామ పంచా యతీ సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నానని గ్రామ ఓటర్లు ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామాభివృద్ధికి పాటుపడే వ్యక్తిని గెలిపించా లని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎలగందుల రాజు ఓటర్లను కోరారు. బుధవారం రాగంపేట గ్రామం లోని వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లా డుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయుటకు అధిక సంఖ్యలో గ్రామంలోని ప్రజలందరూ గ్రామ ఓటర్ల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపొందా లని గ్రామ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉప సర్పంచ్ మీసా రవిందర్, వెంకటేష్, వాంకుడోత్, కుందనపల్లి జానయ్య, కొయ్యడి వినోద్ కుమార్, కొయ్యడి ఉప్పలయ్య, ఏపూరి సంపత్, గొండేటి రాంబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గామస్తులంతా ఓటు హక్కును వినియోగించాలి

### సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ పిలుపు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : రాష్ట్రంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో రేపు మొదటి విడత లో గ్రామస్తులందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని ప్రముఖ కవి అంపశయ్య నవీన్ పిలుపునిచ్చారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి ఎన్నికలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజికవేత్త, ఓటరు చైతన్య పోరాట యోధుడు నిమ్మల శ్రీని వాస్ చేస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాల వివరాలు తెలుసుకొని శ్రీనివాస్ ను అభినందిస్తూ మాట్లాడారు.ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఒక్కరి ఓటు కీలకమని, గ్రామాభివృద్ధి వైపుకు దారితీసే నిర్ణయాల్లో ప్రజలు నేరుగా పాల్గొనాలి అని వారు పేర్కొన్నారు. ప్రతి ఓటు గ్రామ భవిష్య త్తును నిర్మించే శక్తి అని వారు హితవు పలికారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలలో బిసి అభ్యర్థులను గెలిపించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



ప్రజాపక్షం/వరంగల్ : రాష్ట్రంలో గ్రామ పంచా యతీలకు జరుగుతున్న ఎన్నికలలో జనరల్ స్థానాలలో పోటీ చేసిన బిసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి బిసిల సత్తా చాటాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపా ముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీని తుంగలోతొక్కిన ముఖ్యమంత్రి గతంలో ఉన్న 23శా తాన్ని కూడా 17శాతానికి తగ్గించి ఎన్నికలు నిర్వహిస్తుం డడం బిసి సమాజానికి ద్రోహం చేయడమేనన్నారు. శాసనస భలో చేసిన బిల్లులను పార్లమెంట్‌లో చర్చకు పెట్టించి పాస్ చేయం చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫల మైందన్నారు. బిసినని పదేపదే చెప్పుకునే ప్రధానమంత్రి బిసి రిజ ర్వేషన్లను రాజ్యాంగం లోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్పించకుండా బిసిలకు తీరని అన్యాయం చేశారన్నారు. రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజ ర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితిలో పార్టీ పరంగా 42 శాతం ఇస్తా మని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు కూడా బిసిలను మోసం చేశాయని,ఈ పరిస్థితుల్లో జనరల్ స్థానాలలో బిసిలు పోటీ చేసి తమ సత్తా చాటాలని బిసి సంఘాలు ఇచ్చిన పిలుపునుసరించి పోటీ చేస్తున్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఈనెల 11,14,17 తేదీలలో మూడువిడతలుగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో రాజకీయాలకతీతంగా బిసిలందరూ చైతన్యంతో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, బిసిల అభ్యర్థులకు సహకరించి ఓటేసి గెలిపించాల న్నారు. రానున్న కాలంలో బిసి రిజర్వేషన్ల సాధనకు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇవ్వకుంటే సమ్మె

### హాస్పిటల్ సూపరిండెంట్‌కు సమ్మె నోటీస్



ప్రజాపక్షం/నర్సంపేట : జిల్లా ఆస్పత్రి, మెడికల్ కళా శాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తామని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యువరాజు అన్నారు. తెలంగాణ మెడి కల్ కాంట్రాక్టు యూనియన్ (బిఆర్‌టియూ అనుబంధ) ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ కిషన్ కు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా బిఆ ర్టీయు జిల్లా అధ్యక్షుడు యువరాజు మాట్లాడుతూ ఆరు నెలల నుండి కార్మికులకు వేతనాలు లేకుండా ఉంటే వారి కుటుంబాల జీవనం ఎలా కొనసాగుతాయని ప్రభుత్వం నుండి వేతనాలు రావడం ఆలస్యం అయితే సదరు కాంట్రాక్టర్ మూడు నెలల వేతనం చెల్లించాలని కాంట్రాక్టు కుదుర్చుకున్నపుడు ఒప్పందంలో ఉన్న ఈ కాంట్రాక్టర్ 2 నెలల వేతనం చెల్లించి చేతులు దులుపుకు న్నారని అనేకసార్లు కాంట్రాక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం నుండి బడ్జెట్ పెండింగ్ లో ఉందని దాటవేస్తున్నారే తప్ప సమస్య పరిష్కారం కావడం లేద న్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వైద్య ఉన్నత అధికా రులు స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఇవ్వాలని లేదంటే సమ్మె నోటీసు ఇచ్చిన నాటి నుండి 15 రోజులు గడిచిన తర్వాత సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రదీప్ కార్య దర్శి సుమన్ ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ కోశాధికారి భాస్కర్ ఎలీషా సుప్రజా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు




## ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలి

### మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్

ప్రజాపక్షం/నర్సంపేట : మహేశ్వరంలో ఆరోగ్య స్థాయిని మెరుగు పరిచేలా చర్యలు తీసుకోవాలని నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సి పాల్ మోహన్‌దాస్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ వైద్య కళాశాల202526 బ్యాచ్ మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు మహేశ్వరం గ్రామాన్ని కుటుంబ దత్తత కార్యక్రమంను కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఇదొక మంచి సువర్ణ అవకాశమని, ప్రజల ఆరోగ్య పరిస్థితి, వారి పరిస రాలు, ఇతర వివరాలను సేకరించి, రాబోయే నాలుగున్నర సంవత్స రాలలో వారి ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని వారి వ్యక్తిగత వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితి, ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొని రాబోయే రోజుల్లో వారి పరిసరాలు, ఆరోగ్య పరిస్థితి మెరుగుపరుచుకునేలా చేయడమే ఈకుటుంబ దత్తత కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుజాత, డాక్టర్ సుచరిత, మహేందర్ రెడ్డి, విజయకుమార్, పద్మజ, అశోక్, పంచాయతీ సెక్రటరి శ్రీశైలం పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా కృషి

### అంతర్జాతీయ (ప్రపంచ) మానవ హక్కుల దినోత్సవం



ప్రజాపక్షం/నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ (ప్రపంచ) మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ మానవ హక్కులను కాపాడడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా సంఘటితంగా చేయి చేయి కలిపి కృషి చేయాలన్నారు. వివక్షత, వెట్టిచాకిరీ, బానిసత్వం లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు పునరాంకితం కావాలని, ప్రతి వ్యక్తి తన హక్కులను గౌరవించాలన్నారు. స్వేచ్ఛను హరించే అధికారం ఎవ్వరికి లేదు. హక్కులను సాధించుకునే హక్కు ప్రతీ ఒక్కరిదని, మానవ హక్కుల ఉల్లంఘన మానవతకే వ్యతిరేకం అని అన్నారు. ఎక్కడ అయితే ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా ఉంటుందో అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ వాలంటీర్ వెంకట్రామనర్సయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు ఎంసిపిఐ(యు) వినతి



ప్రజాపక్షం/నర్సంపేట : మున్సి పల్ యాక్ట్ ప్రకారం వేతనాలు చెల్లిం చాలని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి కోరారు. నర్సంపేట మున్సిపాలిటీలో విలీన మైన గ్రామాల్లో పనిచేస్తున్న పారి శుద్ధ కార్మికులు కాంట్రాక్టు ఔట్సో ర్సింగ్ పద్ధతిలో ఉన్నవారికి వేత నాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ బుధవారం ఎంసిపిఐ (యు) నర్సంపేట డివి జన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజే శారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ యాక్ట్ ప్రకారమే వారికి వేతనాలు చెల్లిస్తున్నారని , నర్సంపేట మున్సి పాలిటీలో విలీనమైన కూడా ఇప్పటి వరకు మున్సిపల్ చట్టం ప్రకారం వేతనాలు చెల్లించడంలో పాలకవ ర్గాల విఫలమయ్యారని మండి పడ్డారు . ఏ గ్రామంలోనే ఆ గ్రామా నికి బయోమెట్రిక్ ద్వారా హాజరు పద్ధతిని కొనసాగించాలని అన్నారు . విలీన గ్రామాల్లో ఉపయోగించే వాహనాలను నర్సంపేట పట్టణంలో ఉపయోగించకూడదని గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యాన్ని తొలగించి సమస్యలను పరిష్కరించాలన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి , జన్ను రమేష్ తదితరులు పాల్గొ న్నారు .

## నేటి నుండి మెజీషియన్ సికిందర్ ఇంద్రజాల ప్రదర్శన

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కాన్పూర్ నుండి విచ్చేసిన మెజీ షియన్ సికందర్ అంతర్జాతీయ స్థాయి ఇంద్రజాల ప్రదర్శనలు హన్మకొండ నగరం అంబేద్కర్ భవన్‌లో డిసెంబర్ 11 నుంచి 28 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు మరియు సాయంత్రం 6గంటలకు నిర్వహించనున్నారు. మంగళవారం హనుమకొండ లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ లాంటి ప్రముఖ నగరా లలో వివిధ వేదికలపై పదివేలకు పైగా ప్రదర్శనలు ఇవ్వడం జరి గిందని, ప్రస్తుతం హన్మకొండలో తన మ్యాజిక్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయడానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రముఖ స్థానిక మెజిషియన్‌లు కల్యాణ్, శ్రీనివాస్ రెడ్డి, ఇతర సహచరులు ఆయనను హృదయపూర్వకంగా స్వాగతిం చారు.ఈ ప్రదర్శన గ్రాండ్ ఓపెనింగ్ డిసెంబర్ 11న సాయంత్రం6 గంటలకు హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందని, సన్నా హాలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కొత్త దనం, వైవిధ్యం రెండూ ఉంటాయని, ప్రతి మెజిషియన్ కు వారి స్వంత ప్రత్యేక శైలి ఉంటుందను,సికిందర్ బృందం డైనోసార్ భ్రమ, బెర్ముడా ట్రయాంగిల్ ప్రభావం, అనేక ఇతర ఉత్కంఠభరితమైన ఇంద్రజాల విన్యాసాలను ప్రదర్శిస్తుందని,ఈ కార్యక్రమంలో కామెడీ మ్యాజిక్ యొక్క ప్రత్యేక టచ్ కూడా ఉంటుందని తెలిపారు. కొత్త షో, కొత్త స్టైల్, కొత్త అనుభవంతో ప్రతిరోజూ రెండు షోలు ఉంటాయని, దీని గురించి సమాచారం ఇప్పటికే అన్ని మీడియా సంస్థలకు అందచేయడం జరిగిందని తెలిపారు.

# బాధితులకు ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ ప్రభుత్వం పోలీస్ మహిళా భద్రతా విభాగంలో భాగంగా మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు భరోసా సెంటర్‌లను ఏర్పాటు చేశారు. మహిళలు, పిల్లలు వారు ఎదుర్కొంటున్న లైంగిక, అత్యాచార హింసలు వంటి వేధింపులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకొని బాధితులకు వన్ స్టాప్ సొల్యూషన్‌గా పనిచేస్తున్నాయి. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ భరోసా కేంద్రం విజయవంతంగా పనిచేస్తుంది. సంబంధిత కేసులను త్వరగా, సమర్థవంతంగా నిర్వహించేలా ఒకే పై కప్పు కింద వివిధ సేవలను అందించడంతో పాటు మానసిక చికిత్స, కౌన్సిలింగ్, మెడికల్, లీగల్, ప్రాసిక్యూషన్ వంటి సేవలు భరోసా కేంద్రం అందిస్తుంది. ఇటీవల ములుగు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగినటువంటి వివిధ సంఘటనలలో బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ నుండి జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు భరోసా నోడల్ ఆఫీసర్ ఈ కిశోర్ కుమార్(డిఎస్‌పి), ఇన్‌చార్జి రాజ్యలక్ష్మి ఎం సెంటర్ కోఆర్డినేటర్, భరోసా సిబ్బంది బాధితులకు ఆర్థికసాయం అందించారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఇద్దరు బాధితులకు పై చదువుల నిమిత్తం అయ్యే ఖర్చులను ఆర్థిక సహాయంగా ఇస్తానని భరోసా నోడల్ ఆఫీసర్ ఈ కిశోర్ కుమార్ తెలిపారు. భరోసా సెంటర్ ఇన్‌చార్జి రాజ్యలక్ష్మి ఎం మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు, హోమ్ విసిట్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

# జిల్లా ఎస్పిని కలిసిన ములుగు రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్‌పి కార్యాలయంలో జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌ను బుధవారం ములుగు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ గత మహా మేడారం జాతరలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలు బాగున్నాయని అభినందించారు. ఒకే చోట మంచి నీటి పంపిణీ జరిగిందని, రానున్న మేడారం మహాజాతరలో రెడ్‌క్రాస్ సేవలు మరింత విస్తృతంగా చేస్తూ రెండు మూడు చోట్ల మినరల్ వాటర్ కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలందించాలని కోరారు. ఎస్‌పి అభినందిస్తూ మీరు చేసే ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు ఆధ్వర్యంలో గత మేడారం జాతరలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ చేయడం జరిగిందని, రానున్న మహా జాతరలో రెండు లేదా మూడు చోట్ల బాటిల్స్ మినరల్ వాటర్ పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ చుంచు రమేష్, పాలక మండలి సీనియర్ సభ్యుడు కొట్టె రాజిరెడ్డి, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు ప్రతివారం ఆరోగ్య సమీక్ష చేయాలి

### హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య

**ప్రజాపక్షం/హనుమకొండ:** వైద్యాధికారులు ప్రతి వారం తమ పరిధిలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు సమీక్ష చేయాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ.అప్పయ్య సూచించారు. మంగళవారం హనుమకొండ డీఎంహెచ్ఓతో పాటు ప్రోగ్రాం అధికారులు ఏకకాలంలో పట్టణ పరిధిలోని వడ్డేపల్లి,శాయంపేట, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం జి ఎంహెచ్ ,పెద్దమ్మ గడ్డ,లష్కర్ సింగారం,బోడగుట్ట,హసన్ పర్తి పీహెచ్సీలలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రోగ్రాం అధికారులతో డీఎంహెచ్ఓ తన చాంబర్లో సమీక్ష నిర్వహించారు. టీబీ ముక్త భారత్ అభియాన్,మాతా శిశు సంక్షేమం, ఎన్సిడి, ఇమ్యునైజేషన్ కార్యక్రమాల లక్ష్యాలను, సాధించిన ప్రగతి ని ఏయన్ యం ల వారీగా సమీక్షించి లక్ష్యాలను సాధించలేని వారికి వారం రోజులు గడువు ఇచ్చారు. తమ లక్ష్యాలను సాధించని వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోవడానికి వెనకాడ బోమని ఆయన తెలియజేశారు. నవంబర్ 21వ తేదీన పట్టణ పరిధిలోని వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష తదనంతరం టీబీ స్క్రీనింగ్ శాతం లో మెరుగుదల ఉందని, దీనిని ఇలాగే కంటిన్యూ చేయాలని, ఏఎన్సీ రిజిస్ట్రేషన్ లో ప్రొపోర్షనేట్ టార్గెట్ ప్రకారం 80 శాతం నమోదు చేయడం జరిగిందని దీనిని ఈ నెలాఖరుకు 100 శాతం సాధించాలన్నారు. ఎన్ సీడీ, ఇతర ఆరోగ్య కార్యక్రమాల ఆన్లైన్ నమోదులో నెట్వర్క్ సమస్య,ట్యాబులు, ఆధార్ కార్డుల వలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రోగ్రాం అధికారులు డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని డిఎం హెచ్వో తెలియజేశారు.ఈ సమీక్షలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రుబీనా,డెమో అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ బరిలో 114 మంది సర్పంచ్ అభ్యర్థులు

### రెండు పంచాయతీలు ఏకగ్రీవం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మూడో విడుత పంచాయితీ ఎన్నికలలో భాగంగా ఉపసంహరణలు ముగిశాయి. అయితే పోటీలో నిలిచే అభ్యర్థుల పేర్లు ఖరారు చేయడానికి అర్ధరాత్రి దాటింది. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వర్కల వేదవతి మాట్లాడుతూ మండలంలో మొత్తం 38 గ్రామ పంచాయితీలు, 336 వార్డులు ఉన్నాయి. వాటిలో గుడికుంటతండా, బీక్యానాయక్ తండా గ్రామ పంచాయితీలు సర్పంచ్ అభ్యర్థుల తోపాటు మొత్తం 41 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 36 గ్రామ పంచాయితీలకు గాను సర్పంచ్ అభ్యర్థులు 114 మంది ఎన్నికల బరిలో నిలవగా, 702 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు. మొత్తం 38 గ్రామాలకు 326 మంది సర్పంచ్ అభ్యర్థులు, 862 మంది వార్డు సభ్యులకు గాను నామినేషన్లు దాఖలు చేశారు. అయితే అందులో చెల్లుబాటు అయిన నామినేషన్లు 243, కాగా 821 వార్డు సభ్యుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి. 129 మంది సర్పంచ్ అభ్యర్థులు, 119 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకోగా, ఎన్నికల బరిలో 114 మంది సర్పంచ్ అభ్యర్థులు, 702 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని ఎంపీడీవో వేదవతి తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామాలు గుడికుంటతండాలో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో భర్త ఒకటి భార్య ఒకటి చొప్పున దాఖలు చేయగా భార్య జ్యోతి నామినేషన్ ఉపసంహరించుకోవడంతో భర్త బానోతు మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా బీక్యానాయక్ తండా బానోతు కమిలీతోపాటు మరో ఆరుగురు నామినేషన్లు దాఖలు చేశారు. ఆరుగురు నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో కమిలీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎంపిడిఒ వేదవతి తెలిపారు.

# రాజీపడదగ కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి మన ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదివారం జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంక్, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరై, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసు వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయుటకు గాను వివిధ తేదీలలో న్యాయమూర్తులతో పోలీస్ అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదులతోనూ, బ్యాంక్, చిట్‌ఫండ్ మేనేజర్లతో, కోర్టు కానిస్టేబుల్స్‌తో వేరు వేరు సమావేశాలు ఏర్పాటు చేసి అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతి మనిషికి పుట్టుకతోనే జీవించే హక్కు




**ప్రజాపక్షం/ములుగు:** ప్రతి మనిషికి పుట్టుకతోనే జీవించే హక్కు ఉంటుందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారంగా ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ భూమి మీద జీవించే ప్రతి మనిషికి పుట్టుకతోనే హక్కులు లభిస్తాయని, ప్రపంచంలోని మానవ జాతి మొత్తం ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలోని ప్రతి ఒక్కరికి హక్కులున్నట్టే, గౌరవం పొందాలని ఈ మానవ హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అడ్వకేట్ కొండి రవీందర్, ఉపాధ్యాయులు ఎండి ఖలీల్, వి వీరనారాయణ, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపి ఓటు హక్కు వినియో గించుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని సూచించారు. 1) ఓటర్ కార్డు 2) ఆధార్ కార్డు 3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు 4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డ్ 8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు 9) ఇండియన్ పాస్‌పోర్ట్ 10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్ 11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు12) ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు 13) దివ్యాంగుల గుర్తింపు కార్డు14) పట్టాదార్ పాస్ పుస్తకం 15) రేషన్ కార్డు 16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం 17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్ 18) ఆర్‌జిఐ ద్వారా జారీ చేయబడిన ఎన్‌పిఆర్ స్మార్ట్ కార్డు పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించిఓటరుఓటుహక్కు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# గ్రామస్తులందరూ ఓటు హక్కును వినియోగించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్రంలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో రేపు మొదటి విడత లో గ్రామస్తులందరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని ప్రముఖ కవి అంపశయ్య నవీన్ పిలుపునిచ్చారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి ఎన్నికలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజికవేత్త, ఓటరు చైతన్య పోరాట యోధుడు నిమ్మల శ్రీనివాస్ చేస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాల వివరాలు తెలుసుకొని శ్రీనివాస్ ను అభినందిస్తూ మాట్లాడారు.ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రతి ఒక్కరి ఓటు కీలకమని, గ్రామాభివృద్ధి వైపుకు దారితీసే నిర్ణయాల్లో ప్రజలు నేరుగా పాల్గొనాలి అని వారు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు చూపించే ప్రలోభాలకు లొంగకుండా, తమ గ్రామ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా యువత ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని, గ్రామ పంచాయతీని పారదర్శకత, బాధ్యత, అభివృద్ధి విలువలతో ముందుకు తీసుకెళ్లే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు."గ్రామం మనది, అభివృద్ధి మనదేనని,అందుకే ఓటు కూడా మన:సాక్షితో వేయాలి" అని నిమ్మల శ్రీనివాస్, అంపశయ్య నవీన్ సంయుక్తంగా అన్నారు. ప్రజల చిన్న నిర్ణయం కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని, ప్రతి ఓటు గ్రామ భవిష్యత్తును నిర్మించే శక్తి అని వారు హితవు పలికారు.

# అభ్యర్థుల లెక్కలు పక్కాగా ఉండాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామ పంచాయితీ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు జమ, ఖర్చులు పక్కాగా ఉండాలని జిల్లా ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ జయశ్రీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబంధించిన నియమ నిబంధనలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2011 జనాబా లెక్కల ప్రకారం ఐదువేలకు మించి జనాభా గ్రామ పంచాయితీలో రూ.2.5లక్షలు, వార్డు సభ్యులకు రూ.50వేలు, 5వేల కంటే తక్కువ గల గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థులు రూ.1.5లక్షలు ఖర్చు చేయవచ్చన్నారు. 5వేల కంటే తక్కువ జనాభా కలిగిన గ్రామాలలో పోటీ చేస్తున్న వార్డు సభ్యులు రూ.30వేలు ఖర్చు చేయాలన్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండా ఎన్నికల జమ ఖర్చులు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ స్వర్ణలత, ఎంపీడీవో వేదవతి, తహశీల్దార్ సరస్వతి, ఎస్‌ఐ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** నేడు తొలి దశ గ్రామ పంచాయితి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆర్‌డిఒగోపిరామ్ పర్యవేక్షణలో బుధవారం మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్‌లో మండలంలో ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రభుత్వ సిబ్బందికి తహాశిల్దార్ ఫణి కిషోర్ రూట్‌ల వారీగా ఎన్నికల సామాగ్రిని అందించారు. మండలంలో మొత్తం 12 రూట్‌లను ఏర్పాటుచేయగా ఒక్కో రూట్‌కు నాలుగైదు గ్రామాలు ఉన్నట్లు ఆర్‌డిఒ గోపిరామ్ తెలియజేశారు. ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు మండలంలోని ఆయా గ్రామాలలోని పోలింగ్ కేద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. నేటి ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగనున్నట్లు ఆయన తెలిపారు. తిరిగి 2 గంటల నుండి పోలింగ్ కౌంటింగ్ ప్రారంభించి 4 గంటల లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. పోలింగ్ జరుగనున్న ఆయా గ్రామాలలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లలో ఎంపిడిఒ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, రఘునాథపల్లి గ్రామ పంచాయితి సెక్రటరీ బాల కిషన్, గ్రామ పంచాయితి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిపి ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్




**ప్రజాపక్షం / వరంగల్ :** జిల్లాలో ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో బుధవారం రాండమైజేషన్ నిర్వహించారు. ఈ రాండమైజేషన్ ద్వారా గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడతలో 3వ ర్యాండమైజేషన్, మూడవ విడతలో 2వ ర్యాండమైజేషన్, మైక్రో అబ్సర్వర్ల రెండవ ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బందిని ఎంపిక చేయడమైనదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నియమావళి ననుసరించి ఎన్నికల పిఓ., ఓ.పీ.ఓ లు, మైక్రో అబ్సర్వర్ ల ర్యాండమైజేషన్ జరిగింది. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలోని రెండవ విడత లో దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, సంగెం,మూడవ విడతలో ఖానాపూర్, చెన్నారావుపేట, నర్సంపేట, నెక్కొండ మండలాల వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను, మైక్రో అబ్సర్వర్ లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగింది. జిల్లాలోని మొదటి విడత లో గల 85 గ్రామ పంచాయతీలు, 731 వార్డు స్థానాలకు, రెండవ విడత 114 గ్రామ పంచాయతిలు, 984 వార్డులకు గాను ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, పి.ఓ., లను ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో రెండవ విడతలో 2658, మూడవ విడతలో 2377 మంది అలాగే మొదటి విడతలో 30 ,రెండవ విడతలో 42, మూడవ విడతలో 28 మంది మైగ్రో అబ్సర్వర్ల ను పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో డిసిఓ నీరజ, డిపిఓ కల్పన, లీఫ్ బ్యాంక్ మేనేజర్ రాజు, డిఇఒ రంగయ్య నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికల నిర్వాహణ

## ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్



**ప్రజాపక్షం/జనగామ:**మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎన్నికల అబ్జర్వర్ రవికిరన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. మొదటి విడత చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్, లింగాలఘనపురం, జఫర్‌గడ్, రఘునాథపల్లి మండలాల్లో ఎన్నికలు జరగనుండగా క్షేత్ర స్థాయిలో ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పరిశీలించారు. స్టేషన్‌ఘనపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్రిస్టిబూషన్ సెంటర్‌ను పరిశీలించారు. పోలింగ్ అధికారులకు ఇచ్చిన మేటీరియల్‌ను చెక్ చేశారు. మైక్రో అబ్జర్వర్స్‌తో మాట్లాడారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారికి కావల్సిన సమాగ్రిని వేరు చేసి సిద్దంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన ఓటింగ్ నిర్వాహణను మరోసారి చెక్ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఏమైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. తాగునీరు, లైటింగ్, ఫార్కింగ్ తదితర ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. అనంతరం రఘునాథపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబూషన్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. పోలింగ్ అధికారులు ఏర్పాటు చేసిన భోజన సుదపాయాలను పరిశీలించారు. ఆర్‌డిఒ వెంకన్న, గోపిరాంతో పాటు తహాశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

# పోలింగ్ మందు 44 గంటల సైలెన్స్ పీరియడ్ అమలు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు నియమావళి మేరకు సంబంధిత మండలాల్లో సైలెన్స్ పీరియడ్ అమల్లోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య తెలిపారు.

మొదటి విడత : గుమ్మడిదల హత్నూర ,కంది, కొండాపూర్, పటాన్చెరు ,సదాశివపేట, సంగారెడ్డి మండలాల్లో డిసెంబర్ 09వ తేది సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేదం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

**రెండవ విడత:** అందోల్ ,చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడం పల్లి ,మునిపల్లి, పుల్కల్, రాయికోడ్ ,వట్పల్లి, జహిరాబాద్ మండలాల్లో డిసెంబర్ 12వ తేది సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేదం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. మూడవ విడత : కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట ,సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల్లో డిసెంబర్ 15 తేది సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలు నిషేదాజ్ఞనలు ఉంటాయని తెలిపారు.

# పారదర్శకంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

## ఎన్నికల పరిశీలకుడు ఫణీంద్ర రెడ్డి




**ప్రజాపక్షం/భూపాలపల్లి:**గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధ నలు పాటించా లని జిల్లా ఎన్నికల పరిశీల కులు ఫణీంద్ర రెడ్డి సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మొగు ళ్లపల్లి, గణపురం మండలాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధనలు పాటించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న మెటీరియల్‌ను పూర్తిగా సక్రమంగా అందించాలని, సిబ్బంది మెటీరియల్ పరిశీలించాలని తెలిపారు. మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ఎన్నికలు జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహాసీల్దార్లు, ఎంపీడివోలు తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి వెంటనే క్షమాపణ చెప్పాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం/జనగామ :**సిపిఎంపై అసత్య ఆరోపనలు చేసిన స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటనే క్షమాపన చెప్పాలని, లింగాలఘనపురం మండల కార్యదర్శి కరుణాకర్ భార్యపై దాడి చేసిన బిఆర్‌ఎస్ నాయకులను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్‌తో కలిసి జాన్‌వెస్లీ మాట్లాడారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటున్నారే అక్కస్సు, ఆరోపనలతో లింగాలఘనపురం మండల కార్యదర్శి కరుణాకర్ భార్య ఉపేంద్రను బిఆర్‌ఎస్ గుండాలు ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడడంతో పాటు చెప్పుల దండ వేస్తామని బెదిరించారన్నారు. మనస్తాపంతో ఉపేంద్ర ఆత్మహత్యయత్నానికి పాల్పడిందన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం, బిఆర్ ఎస్ గుండాలకు పోలీసులు వత్తాస్ పలకడం సరియైంది కాదన్నారు. ఇలాంటి విషయాల్లో జిల్లా ఎన్నికల అధికారిగా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు పట్టించుకోకపోవడం వలన రాజకీయ పార్టీలకు గుండాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన భేషరతుగా క్షమాపన చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మతోన్మాధానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో పాల్గొంటుందన్నారు. తెలంగాణలో అనేక మంది ప్రముఖులు ఉన్నప్పటికి ట్రంప్ మార్గ్, ఆదాని, అంబానీ మార్గ్‌లు పెట్టడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ట్రంప్ బడా పెట్టుబడిదారులకు కొమ్ముకాసే వ్యక్తి అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి ఆహాల్య, శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, బూడిద గోపి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ శ్రేణుల గెలుపు కడియం శ్రీహరికి గుణపాఠం కావాలి

## ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం /వేలేరు:**మండలంలో జరుగుతున్న గ్రామపంచాయితీ ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గుణపాఠం చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్‌రెడ్డి అన్నారు.మంగళవారం వేలేరు మండలంలోని మల్లికుదుర్ల,సోడశపల్లి,వేలేరు గ్రామాలలో బిఆర్‌ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా నిరుపేదలకు చేసింది ఏమీలేదని అన్నారు.కడియం శ్రీహరి అండదండలతో కొంత మంది దందాలకు పాల్పడుతూ అమాయకులపై దాడులకు పాల్పడడం సరైందికాదని కొన్ని పథకాలు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం సరైందికాదని ఆరోపిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో బిఆర్‌ఎస్ అభ్యర్థులు ఇట్టబోయిన భూపతిరాజు,జోడుముంతల కిరణ్,జక్కుల మౌనిక,వెన్నం రమాదేవి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలుచేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలుచేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నక్కవానిగూడెం, ఇటికాలపల్లి, లింగంపల్లి, మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్, బచ్చన్నపేట, చిన్నరామన్‌చర్ల, పోచన్నపేట, నారాయణపూర్, ఆలీంపూర్, వీఎస్‌ఆర్‌నగర్, కట్కూర్, బండనాగారం, కొడవటూర్, నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, పడమటికేశవాపూర్, గోపాల్‌నగర్, కేశిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో పోతుల వెంకటేష్, కొలుగూరి రాములు, శాకంపల్లి రవీందర్ రెడ్డి, రాధ, శ్రీధర్‌గౌడ్, నరేందర్, ఆజాం, ఫిరోజ్, విజయరాములు, కళ్యాణి పరుశరాములు, రవి, కవిత, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, రాజుగౌడ్, స్వామి, నాగలక్ష్మి, స్రవంతి, రవిల గెలుపుకోరుతూ ప్రచార సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీల అమలులో కాంగ్రెస్ పార్టీగా విఫలమైందన్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలన్నీ రద్దు చేస్తున్నారన్నారు. మరో మూడేళ్లు యధావిధిగా కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అయితే కాంగ్రెస్ ఓటెయ్యండని లేదంటే బీఆర్‌ఎస్ అభ్యర్థులకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బచ్చన్నపేటలో యువకుడు నరేందర్‌ను ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే బచ్చన్నపేటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. మండలంలో 25 గ్రామ పంచాయితీలపై గులాబిజెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్య, సుధాకర్, అంబదాసు, అనిల్‌రెడ్డి, కృష్ణంరాజు, రాజనర్సు, సతీష్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/వేలేరు:** రెండవ విడుత స్థానిక సంస్థల గ్రామ పంచాయితీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు మండలంలోని వివి ధ గ్రామాలలో గల్లీగల్లీకి హోరాహోరీగా డిజె సౌండ్స్‌తో ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది.బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో విజయపురి మల్లికార్జున్,బిల్ల యాదగిరి,ఇట్టబోయిన భూపతిరాజు, పీచరలో రఘునాయకుల కవిత శ్రీధర్‌రెడ్డి, మరిజె అనిత,జల్తారి రేణుక,మాచర్ల కవిత,శాలపల్లిలో కూరపాటి అశోక్,కూరపాటి శంకర్,సోడశపల్లిలో మెరుగు కోమల,వెన్నం రమాదేవి,మల్లికుదర్లలో బొజ్జ రజిత,జక్కుల మౌనిక,కమ్మగోని స్వరూప,కమ్మరిపేటలో జోడుముందల కిరణ్,రాజమల్లయ్య,మద్దెల గూడెంలో మనోజ్ కుమార్,రాజు తదితరులు సర్పంచ్,వార్డు సభ్యులు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో తిరుగుతూ తమకు కెటాయించిన గుర్తులపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్,వార్డు సభ్యులుగా గెలిపించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

## పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ:** హనుమకొండ జిల్లాలో గురువారం జరగనున్న మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కమలాపూర్ లోని మోడల్ స్కూల్ లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎంతమంది పోలింగ్ సిబ్బంది హాజరయ్యారని, ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని, ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు ఎన్ని వాహనాలను ఏర్పాటు చేశారని, ఎన్నికల సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన భోజన సదుపాయాల గురించి కలెక్టర్ పరిశీలించి వివరాలను ఎంపీడీవోలు వీరేశం, బాబులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లను, హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది కేటాయింపు, అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల వారీగా రూట్స్ అలాట్ చేసి జోనల్ రూట్ ఆఫీసర్ల సమన్వయంతో ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు చేర్చాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బందికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంభమవుతుందని, అందుకు సిబ్బంది ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అధికారులు చేసిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియా సంప్రదించగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లకు ఓటు హక్కు పై అవగాహన కల్పించామని తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో గత గ్రామపంచాయతీ ఎన్నికలలో 85 శాతం ఓటింగ్ జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్లు తమ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా స్వయంగా వేస్తామని ముందుకు వస్తున్నారని, ఇది మంచి పరిణామమని అన్నారు. గ్రామాలలో ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో మొదటి విడత మూడు మండలాలైన భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 69 గ్రామపంచాయతీల గాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయని, 64 గ్రామ పంచాయతీలకు, 153 వార్డులు ఏకగ్రీవం కాగా 505 వార్డులకు గురువారం పోలింగ్ జరగనుందని తెలిపారు. ఎక్కువమంది ఓటర్లు ఉన్న పెద్ద గ్రామపంచాయతీలో పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో ఆలస్యం లేకుండా పోలింగ్ ముగిసిన తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించాలని ఎన్నికల సిబ్బందికి తెలియజేశామన్నారు. 69 గ్రామ పంచాయతీలలో 14 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో రవి, భీమదేవరపల్లి, కమలాపూర్ తహసిల్దార్లు రాజేష్, సురేష్ కుమార్, ప్రత్యేకాధికారులు అనసూయ, నరసింహస్వామి, జోనల్, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు రంగం సిద్ధం

### ఎస్పి పరితోజ్ పంకజ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి:** తొలివిడత స్థానిక పోరుకు రంగం సిద్ధమైనట్లు నిష్పక్షపాత స్వేచ్ఛా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు ,ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకోవాలని ,విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ పరితోజ్ పంకజ్ తెలిపారు. ఈసందర్భంగా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికలవిధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ లోకేషన్ కు చేరుకున్నారా అని రూట్ మొబైల్ అదికారులు ఏపిపోలింగ్ కేంద్రానికి సమీపంగా ఉన్నరని గూగుల్ లో కేషన్స్ ద్వారాచెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి అధికారులతో మాట్లాడుతూ నేడు జిల్లాలోని 7 మండలాలలో జరగనున్న తొలివిడత ఎన్నికలను స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు ఎస్పి వివరించారు. తొలి విడత ఎన్నికలు జరగనున్న 129 గ్రామాలను 31 రూట్స్‌గా విభజించి సివిల్, ఆర్మ్‌డ్ సుమారు 1100 మంది పోలీసు అధికారులు సిబ్బంది ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించనున్నామని గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన చెడు నడత గల 1375 మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేసినట్లు ఎస్పీ వివరించారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు , ఊరేగింపులు చేయడానికి అనుమతి లేదని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేందుకు అభ్యర్థులు ,రాజకీయ నాయకులు ప్రజలు పోలీసు వారికి సహకరించాల్సిందిగా ఎస్పీ సూచించారు.

## రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి తెలుసుకోవాలి

### అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భారత రాజ్యాంగం కల్పించినటువంటి మానవ హక్కులను తెలుసుకొని వినియోగించుకోవాలని,అదేవిధంగా విధులను కూడా తెలుసుకొని ఆచరించా లని జిల్లా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల తెలిపారు. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జంగేడు లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్జి మాట్లాడుతూ, యావత్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనకు ఉందని ఎందరో మహనీయుల కృషి ఫలితంగా మానవ హక్కులు, విధుల రూపకల్పన జరిగిందని అన్నారు. ఎక్కడైతే హక్కులకు భంగం వాటిల్లుతుందో అక్కడ చట్టం న్యాయం పనిచేయడం ప్రారంభిస్తుందని తెలిపారు. జీవించే హక్కు సమానత్వ హక్కుతో పాటుగా విద్యాహక్కు అనే చట్టం కూడా మనకు ఉందని దానిని వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్పగా ఎదగాలని జడ్జి సూచించారు. హక్కులను గురించి తెలుసుకొని వాటిని వినియోగించుకున్నప్పుడు మానవ అభివృద్ధి జరుగుతుందని విధులను తెలుసుకొని వాటిని ఆచరించినప్పుడు సమాజం బాగుపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సేవా లాల్ నాయక్, న్యాయవాది మంగళపల్లి రాజకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామటౌన్:** జనగామ మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ బుధవారం విభాగాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మున్సిపల్ శాఖ సమన్వయంతో బాధ్యతతో సమయ పాలనతో పనిచేయాలని, ప్రతి విభాగం పనితీరు స్పష్టమైన ప్రమాణాలతో ముందుకు సాగాలన్నారు. అలాగే పెండింగ్ పనులు, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులు, క్షేత్ర స్థాయి పర్యవేక్షణ, శుభ్రతా కార్యక్రమాల అమలు, మౌళిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బంది, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో సర్పంచ్ అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం సర్పంచ్ బరిలో చతుర్ముఖ పోటీ నెలకొనగా అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం కొనసాగిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటు పడనున్నట్లు ఎవరికి ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారం ముమ్మరం చేశారు. కాళేశ్వరంలో 20227లో గోదావరి పుష్కరాలు జరుగనుండటంతో సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సర్పంచ్ పీఠం దక్కించుకునేందుకు అభ్యర్థులు ఎవరికే వారే తమ ప్రచారాలు ముమ్మరం చేశారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ బందోబస్తు

### ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:జిల్లా ఎస్పి సంకీర్త్




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో జరుగనున్న గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలను శాంతియుతం, పారదర్శకం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మొత్తం 570 మంది పోలీసు అధికారులుసిబ్బందితో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేదని అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా, క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని గణపురం, రేగొండ, గోరు కొత్తపల్లి, మొగుళపల్లి మండలాలలో ఏకగ్రీవం అయిన 5 గ్రామపంచా యతీలను మినహాయించి, మొత్తం 86 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని భద్రతా చర్యలు లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.పోలింగ్ కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో గుమికూడడం నిషేధించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ సిబ్బంది తన విధులను అత్యంత క్రమశిక్షణతో నైపుణ్యంతో నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## రఘునాథపల్లిలో పోలీసుల కవాతు

### వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** తొలి దశ గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలని వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ కోరారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికల సమయంలో ఎవరైనా గొడవలను సృష్టిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో స్టేషన్‌ఘనపూర్ ఏసిపి భీమ్ శర్మ, హన్మకొండ ఏసిపిసత్యనారాయణ, జనగామ రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే పోలింగ్ ఏర్పాట్లు పూర్తి మెదక్: ఆర్‌డిఒ

ప్రజాపక్షం/రేగోడ్ మెదక్ జిల్లా రేగోడ్ మండలంలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలరు సర్వం సిద్ధం చేశారు బుధవారం మెదక్ ఆర్ డి ఓ రమాదేవి ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు గ్రామాలకు చేరవేశారు రేగోడ్ మండలంలో నాలుగు రూట్ల లో బస్సులను ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తరలించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రేగోడ్ మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు సమస్యాత్మక గ్రామాలైన గజవాడ, టి. లింగంపల్లి, సిందోల్, రేగోడ్, గ్రామాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డిఇఒ విజయ ఎంపిడిఒసీతా రావమ్మ తాసిల్దార్ దత్తారెడ్డి ఎస్సై పోచయ్య ఎంఈఓ గురునాథ్ తదితరులు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి...అభివృద్ధి చేసి చూపిస్తా..

### స్వతంత్ర్య అభ్యర్థి యాలం శ్రీలత




**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలంలోని సర్వాయి గ్రామ సర్పంచ్‌గా తమను గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభ్యర్థి యాలం ప్రణీత అన్నారు. గ్రామ ప్రజలు తనను ఆదరించి లేడి పర్సు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సర్వాయి, చిట్యాల, మల్కాపల్లి, భూపతిపురం గ్రామాల ఓటర్లను కోరారు. ప్రజానీకానికి ఏ చిన్న ఆపద కలిగిన అండగా ఉండి వెన్నంటి ఉంటానని చెప్పారు. సర్వాయి గ్రామ పంచాయతీ ప్రజల కోసం ఎంతటి సమస్యనైనా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి క్షణాల్లో పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. సిసి రోడ్లు, మురుగుకాలువలు, వడ్ల కొనుగోలు కేంద్రం, స్మశాన వాటిక చదును చేయించి శాశ్వతంగా ఉండేలా చూస్తానన్నారు. సర్వాయి గ్రామ పంచాయతీ ఆవరణలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, చిట్యాల, భూపతిపురం గ్రామాలను, గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసే విధంగా, ప్రతి వాడకు సిసి రోడ్లను, అలాగే మెయిన్ రోడ్లలో కూడా వీధి దీపాలు ఏర్పాటు చేస్తానన్నారు. ఆదరించి మీ అమూల్యమైన ఓటు లేడి పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని యాలం ప్రణీత, సర్వాయి గ్రామ పంచాయతీ ప్రజలను కోరారు.

## ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు; కలెక్టర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలో ఈ నెల 11, 14,17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు ఓటరు గుర్తింపు కార్డు లేని పక్షంలో ఇతర 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా గుర్తింపు కార్డును తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి పి .ప్రావీణ్య సూచించారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం



### మెదక్ జిల్లాలో ఆరు మండలాల్లో ఎన్నికలు
### ఓటర్లు 1,74,356,పోలింగ్ కేంద్రాలు 1292
### పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలోని ఆరు మండలాల్లో జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మొదటి విడతలో పాపన్నపేట్, హవేలీ ఘన్పూర్, అల్లాదుర్గ్, రేగోడు, శంకరంపేట (ఏ) మండలాల్లోని గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగనున్నాయి. ఆరు మండలాల్లో మొత్తం 1,74,356 మంది ఓటర్లు ఉండగా, 1292 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తును ఏర్పాటు చేసింది.జిల్లాలో మొదటి విడత స్థానిక ఎన్నికలలో 160 గ్రామ పంచాయతీలు ఉండగా , 16 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యారు. మిగిలిన 144 గ్రామ పంచాయతీలకు గాను 411 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారు. 1402 వార్డులకు గాను, 332 ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. పాపన్నపేట మండలంలోని అరికెల గ్రామంలో రెండు వార్డులకు ఎలాంటి నామినేషన్లు రాలేదు. 1068 వార్డులకు గాను 2426 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారు. ఆరు మండలాలకు గాను 1292 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 14 21 మంది పిఓలు, 1529 మంది ఓపిఓలు, 155 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించారు. మండలాల వారీగా ఓటర్ల వివరాలు అల్లాదుర్ మండలంలోని గ్రామ పంచాయతీ ల్లో మొత్తం 23,555 ఓటర్లు ఉన్నారు. పురుషులు 11,296,మహిళా ఓటర్లు 12,259 ఉన్నారు. హవేలీ ఘనపూర్ మండలంలో పురుషుల ఓటర్లు 13,987 మహిళా ఓటర్లు 15,876,మొత్తం 29,863 మంది ఓటర్లు ఉన్నారు. పాపన్నపేట్ మండలంలో మొత్తం 42,403 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు19,986 మంది, మహిళా ఓటర్లు 22,416 ఇతరులు 01 ఉన్నారు.

**సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణ**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజలందరూ పోల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని, శతశాతం ఓటింగ్ నమోదు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగావ్యవహరించాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.

---

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
### జీడి తిరుపతి గౌడ్ పిలుపు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** సర్పంచ్ ఎన్నికల్లో ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి ఎంతో సేవ చేస్తానని జీడి తిరుపతి గౌడ్ అన్నారు. నిజాంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వత రాజకీయాల్లోకి వచ్చి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలనే సంకల్పంతో విద్యావంతుడైన నాకు గ్రామ సర్పంచ్‌గా గెలిపించాలన్నారు. గ్రామానికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతినిధులను గ్రామస్తులకు తెలిసే విధంగా గ్రామ సభలో వాటిని ప్రతి గ్రామస్తులతో చర్చించడం జరుగుతుందన్నారు. సర్పంచ్ గా నన్ను గెలిపిస్తే గ్రామానికి మరింత సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వేడుకుంటున్నాడు.

### ప్రచారంలో దూసుకుపోతున్న చైతన్య రెడ్డి

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వెన్నవరం చైతన్య హనుమంత్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి వర్గం నుండి మంచి స్పందన వస్తుందని గ్రామస్తుల ఆదరాభిమానాలు చూస్తుంటే విజయం ఖాయమైందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం మాజీ సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకాన్ని వమ్ము చేయను
### ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప సర్పంచ్ కలాలి రాజగౌడ్

**ప్రజాపక్షం/కొల్చారం :** నాపై నమ్మకం ఉంచి ఎటి గడ్డ మందాపూర్ గ్రామ ఉప సర్పంచ్ గా ఏకగ్రీవం చేసినందుకు కలాలి రాజగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు సునీతా లక్ష్మా రెడ్డి సహకారంతో సర్పంచ్ పేర్లొళ్ల విమలమ్మ ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామ పెద్దల సహకారం తో అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు రాజగౌడ్ ను ఉప సర్పంచ్ గా ప్రకటించారు. నాయకులు పి.విష్ణువర్ధన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు
### జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పాక్షపాతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు, వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పూర్తి స్థాయి భద్రతా ప్రణాళికను రూపొందించి పటిష్ట బందోబస్తు అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్‌లో పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్తు, పోలింగ్ స్టేషన్ భద్రత, సెక్టార్ మొబైల్, స్ట్రైకింగ్ ఫోర్స్ వంటి విభాగాల సిబ్బందికి ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ సిబ్బంది చేపట్టాల్సిన బాధ్యతలు, అనుసరించాల్సిన విధి విధానాలు, తక్షణ స్పందన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలను ఎస్పీ వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శైలెందర్, సందీప్ రెడ్డి, ఎసై శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు వార్డులలో ఏకగ్రీవం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామపంచాయతీలో 8వార్డు స్థానాలు ఉండగా అందులో నుంచి ఆరు స్థానాలు ఏకగ్రీవం అయినట్టు మండల అధికారులు ప్రకటించారు. ఏదుల్లాపూర్ మొదటివార్డు నామినేషన్ దాఖలు చేసిన గొసికె సాయిలు నామినేషన్ ఒక్కటే ఉండడంతో ఏకగ్రీవం అయింది. రెండోవార్డు నుంచి పులుగం నవ్య, మూడో వార్డు నుంచి మేకల యాదిరెడ్డి ఏకగ్రీవమయ్యారు. నాలుగో వార్డు నుంచి కల్లూరి సత్యకళ, ఆరో వార్డు నుంచి పైనం నర్సింలు, 8వ వార్డు నుంచి కల్లూరి సహదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు మండల ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఏకగ్రీవమైన ఆరు మంది వార్డుసభ్యులను బుధవారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సర్పంచ్ అభ్యర్థి కల్లూరి హనుమంత రావు, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ ఏకగ్రీవమైన వార్డుసభ్యులతో పాటు ఎన్నిక కాబోయే వార్డుసభ్యులు సైతం గ్రామాభివృద్ధిలో సంపూర్ణ సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి వెంకటేష్, సునందరెడ్డి, మండల నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం
### మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రజా సమస్యలను గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నిజాంపేట్ మండల నాయకులతో కలిసి బీఆర్‌ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యుల గెలుపు కోసం వారి తరఫున మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామానికి వెళ్లినా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులే కనబడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయాలుగా మారనున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేండ్లు గడుస్తున్నా, ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయలేక పోయిందని విమర్శించారు. నేడు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల క్రితం మోసపూరితమైన వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లను దండుకొని ఆ తర్వాత మొండి చేయి చూపిందని విమర్శించారు.

ఈ ప్రచారంలో నిజాంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు, నాగరాజు, పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, మాజీ కో ఆప్షన్ అబ్దుల్ అజీత్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్,మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, బిఆర్ఎస్ నాయకులు స్వామి గౌడ్, లచ్చపేట రామగౌడ్, తాడేం మల్లేశం, నాయిని మహేష్, రంజిత్ గౌడ్, మౌరం రాజు నాయిని లక్ష్మణ్, మహమ్మద్ పజిల్, పంపరి శివ, పంపరి రాజశేఖర్, బోప్పారం రాజు రెడ్డి, రాకేష్, బండారి తిరుమల్ కొమ్మాట చంద్రం, తదితరులు పాల్గొన్నారు.



## మెదక్‌లో కిసాన్ ప్యాషన్ మాల్ ప్రారంభం

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ ను మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, సినీనటి, యాంకర్, జబర్దస్ ఫేం అనసూయ, కిసాన్ ప్యాషన్ మాల్ యజమాని, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్‌లో 12 వ కిషన్ ప్యాషన్ మాల్‌ను ప్రారంభించిన మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. బట్టల కోసం మెదక్ నుండి భాగ్య నగరానికి తరలి వెళ్లకుండా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ, మొదటగా నిజామాబాద్‌లో రైతుల బట్టలతో కిసాన్ పేరుతో ప్యాషన్ మాల్ ప్రారంభించడం జరిగిందన్నారు. వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తు ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, షాపింగ్ మాల్ యాజమాన్యం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా ఎన్నికల నిర్వహణ
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పాపన్నపేట మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తహసిల్దార్ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందితో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణీ ని పరిశీలించారు. ముందుగా పాపన్నపేట మండలం లోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీఓ, ఓపీఓ లతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని మైక్రో అబ్జర్వర్ లతో మాట్లాడి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడుత పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

* 7మండలాల్లో 147 గ్రామపంచాయతీలకు పోలింగ్
* ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం.- మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలి



ప్రజాపక్షం/సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలో మొదటి విడుత గ్రామపంచాయతీ ఎన్నికలకు ఈనెల 11న జరిగే పోలింగ్‌కు అధికారయంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.. మొదటి విడుతలో గజ్వేల్ డివిజన్ పరిధిలోని జగదేవ్‌పూర్, గజ్వేల్, మర్కూక్, ములుగు, వర్గల్, దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. 163 గ్రామపంచాయతీ ఎన్నికలకు 16 సర్పంచ్, 224 వార్డు సభ్యులు ఏకగ్రీవమైనాయి. 147 గ్రామ పంచాయతీలకు 480 అభ్యర్థులు బరిలో ఉన్నారు. 163 గ్రామపంచాయతీలకు 1432 పోలింగ్ స్టేషన్లు , 195 రిటర్నింగ్ అధికారులు నియమించారు. 1718 పోలింగ్ అధికారులు, 1957 ఓపిఓలు, 86 మంది మైక్రో అబ్జర్వర్లు, వెబ్ క్యాస్టింగ్ , 26 జోనల్ అధికారులు, 40 మంది రూట్ అధికారులను నియమించారు. ఈసందర్భంగా 7 మండల కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూటర్లు చేసినట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. పోలింగ్ అధికారులు, ఓపిఓలు పోలింగ్ సామాగ్రిని చేసుకోవాలని, బ్యాలెట్ పెపర్లను లెక్క పెట్టుకోవాలన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల పోలింగ్ నిర్వహించాలి. మధ్యాహ్నం 2గంటల తర్వాత కౌంటింగ్ నిర్వహించాలన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత పారదర్శకంగా అధికారుల అనుమతితో ఫలితాలు వెల్లడించాలి. ఎన్నికల విధులకు గైర్హాజరు అయితే వారి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

## ఎలక్షన్ సిబ్బందికి అవగాహన సదస్సు

డిఎస్‌పి ప్రసన్నకుమార్

ప్రజాపక్షం/అల్లాదుర్గం : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా స్థానిక కస్తూర్బా పాఠశాలలో బుధవారం మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ ఎలక్షన్స్ సిబ్బందికి ఎలక్షన్ బందోబస్తు గురించి అవగాహన నిర్వహించారు. అందరు స్టాఫ్ కి బ్రీఫింగ్ చేయడం ప్రీపోల్ పోలింగ్ డే రోజు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి గొడవలు జరగకుండా చూడడానికి తగిన సూచనలను తెలియజేశారు. ఇందులో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఎస్ఐ శంకర్ వెల్దుర్తి ఎస్ఐ చిలిపిచేడ్ ఎస్ఐ మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## చిక్ మద్దూర్‌లో ఇంటింటి ప్రచారం

-సర్పంచ్ అభ్యర్థి ప్రవీణ్య శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/హత్నూర : హత్నూర మండలంలోని చిక్ మద్దూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి వీరన్న ప్రవీణ శ్రీనివాస్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో గత రెండు పర్యాయాలు సర్పంచ్‌గా విజయం సాధించిన తమ కుటుంబం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, శ్రీశైలం, మాజీ సర్పంచ్ అనంతరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైరాన్‌పల్లిలో భారీగా మద్యం పట్టివేత

ధూళిమిట్ట వైన్‌షాప్ ఓనర్, బైరాన్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి రాజమల్లుపై కేసు నమోదు

95,040 రూపాయల విలువ గల 86.4 లీటర్ల మద్యం సీజ్



ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : నామినేషన్ల పర్వం పూర్తి చేసుకుని, ప్రచార పర్వంలోకి అడుగుపెడుతున్న స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపధ్యంలో, ఓ పక్క అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, అభ్యర్థులు కొందరు మాత్రం అవేవి తమకు పట్టవు అన్న చందంగా లక్షల రూపాయల మద్యంను అక్రమంగా దాచిపెడుతూ, పట్టుబడుతున్నారు. ఓటర్లను అప్పుడే ప్రలోభాలకు గురిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోని ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న బర్మ రాజమల్లు అక్రమంగా దేవునూరి దేవదాసు వ్యవసాయ పోలంలోని పత్తి చేనులో నిలువ చేసిన 10 కాటన్ల ఇంపీరియల్‌బ్లూ (ఐ.బి) మొత్తం 86.4 లీటర్ల మద్యంను, 95,040 రూపాయల విలువ గల మద్యం బాటిల్లను నమ్మదగిన సమాచారంతో పట్టుకుని సీజ్ చేసినట్లు, మద్దూరు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు. దీనిపై ధూళిమిట్ట వైన్‌షాప్ ఓనర్, బైరాన్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి రాజమల్లుపై కేసు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మండలంలో 152 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/అల్లాదుర్గం : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం చేసినట్లు డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు ఎన్నికలలో భాగంగా 152 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఈ పోలింగ్ కేంద్రాలకు 152 ప్రొసీడింగ్ అధికారులను, సహాయ సిబ్బందిని నియమించినట్లు వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని తెలిపారు.

**పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సామాగ్రి**

అల్లాదుర్గం మండల పరిధిలోని 16 గ్రామ పంచాయతీలకు 152 పోలింగ్ కేంద్రాలకు, ఎన్నికల సామాగ్రిని అధికారులు సామాగ్రిని పంపిణీ చేశారు. పోలింగ్ కేంద్రాలకు నియామకమైన అధికారులు పోలింగ్ సామాగ్రితో తమ కేటాయించిన గ్రామాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య తరలి వెళ్లారు.

## సర్పంచ్ అభ్యర్థికి మద్దతుగా ఆవుల రాజిరెడ్డి ప్రచారం

ప్రజాపక్షం/హత్నూర : హత్నూర మండలం మంగాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సబ్బతి సరిత కృష్ణ గౌడ్ కు మద్దతుగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపిర్చిన అభ్యర్థిని సరితను ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున గ్రామంలో ఏలాంటి అభివృద్ధి కైనా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సరితను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం అభ్యర్థి సబ్బతిసరిత మాట్లాడుతూ ఒక్క సారి అవకాశం ఇచ్చి సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తా అన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ ,వీది, దీపాలు, సీసీ కెమెరాలు, ఏర్పాటు చేస్తామన్నారు. అదే విదంగా త్రాగు నీటి కోసం మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తూ 6 నెలలకు ఒక సారి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎన్నికల నియమావళిలో ఖర్చు దాటితే వేటు

ఎన్నికల స్టేట్ అబ్జర్వర్ నిశాంతి

ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట : స్థానిక సంస్థల గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం, పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థికి కేటాయించిన విధంగా ఖర్చు చేయాలని, అంతకు మించి "ఖర్చు దాటితే వేటు తప్పదు" అని ఎన్నికల స్టేట్ అబ్జర్వర్ నిశాంతి పేర్కొన్నారు. పోటీచేస్తున్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన నుండి ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు సర్పంచ్ అభ్యర్థికి లక్షా యాబై వేల రూపాయలు, వార్డు సభ్యునికి ముప్పైవేల రూపాయలు దాటరాదని నిశాంతి తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలోని తాజ్ ఫంక్షన్ హాల్, ధూళిమిట్ట మండల కేంద్రంలోని రైతు వేదికలో వేరువేరుగా జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల అవగాహన సమావేశాలు బుధవారం ఆయా మండల ఎన్నికల అధికారులు నిర్వహించారు. స్టేట్ అబ్జర్వర్ నిశాంతి మాట్లాడుతూ అభ్యర్థులు ప్రజలను ఎలాంటి ఇబందులకు గురిచేయకుండా ముందస్తు పర్మిషన్లు లేకుండా ఎవరు కూడ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. స్థానిక ఎన్నికల నిర్వాహన అధికారులు, ధూళిమిట్ట ఎంపిడివో వీరరాజు, ధూళిమిట్ట తహశీల్దార్ ఫహిమొద్దీన్, ఎంపివో జాదవ్ మాధవ్, మండల ఎన్నికల అబ్జర్వర్ యాదగిరి, పంచాయితీ కార్యదర్శులు, ఎఫ్ఎస్టీ, వివిటీ టీంలు, సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## తొలి విడత స్థానిక పోరుకు రంగం సిద్ధం

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

ప్రజాపక్షం/సంగారెడ్డి : తొలివిడత స్థానిక పోరుకు రంగం సిద్ధమైనట్లు నిష్పక్షపాత స్వేచ్ఛా ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు ,ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించుకోవాలని, విజయోత్సవ ర్యాలీలు ఊరేగింపులకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ పరితోజ్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ నేడు జిల్లాలోని 7 మండలాలలో జరగనున్న తొలివిడత ఎన్నికలను స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు ఎస్పీ వివరించారు.

## పోలింగ్ బూత్‌లో సరైన వసతులు లేవు సిబ్బంది ఆందోళన

ప్రజాపక్షం/రేగోడ్ : మెదక్ జిల్లా రేగోడ్ గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ బూత్‌లో సరైన సౌకర్యాలు లేవని ఎన్నికల సిబ్బంది బుధవారం రాత్రి ఆందోళన చేశారు. సౌకర్యాలు కల్పించాలంటూ ఎంపీడీవోను ప్రశ్నిస్తే డ్యూటీ చేసేందుకు వచ్చారా ఎంజాయ్ చేసేందుకు వచ్చారా అన్ని సమాధానం ఇవ్వడం పై ఆందోళన చేశారు ఎంపీడీవో డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు డీపీఓకు ఫిర్యాదు చేశారు రేగోడ్ పోలింగ్ బూత్ లలో సరైన సౌకర్యాలు లేవని రెండు బాత్రూంలో అపరిశుభ్రంగా ఉన్నాయని అన్నారు 45 మంది సిబ్బంది ఉంటే రెండు బాత్రూం ఎలా ఉపయోగిస్తారని కార్పెట్లు లేవని టి భోజనం ఏర్పాటు చేయలేదని అన్నారు ఎంపీడీవో తీరుపై నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై పోచయ్య పోలింగ్ సిబ్బందితో మాట్లాడి సౌకర్యాలు కల్పిస్తామని నచ్చ చెప్పారు అవసరమైతే పక్కనే ప్రాథమిక పాఠశాల బాత్రూంలను వాడుకోవాలని అన్నారు.

## పేటలోని ఆరూర్, ఆత్మకూర్ గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్

ప్రజాపక్షం/సదాశివపేట : రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తేది 9.12.2025 సదాశివపేట పోలీసులు తమ పరిధిలో ఏ సత్తయ్య, సంగారెడ్డి డిఎస్ ప ఆధ్వర్యంలో డి. వెంకటేష్, ఇన్స్పెక్టర్ సదాశివపేట, బందోబస్త్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటర్లలో విశ్వాసం కటించడానికి ప్రశాంతమైన వాతావరణంలో, సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి లక్ష్యంగా సదాశివపేట మండలంలోని ఆరూర్ ,ఆత్మకూర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## కెసిఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగా గ్రామ పంచాయతీలు

ప్రజాపక్షం/సదాశివపేట : కేసిఆర్ పాలనలో గ్రామ పంచాయతీలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చింతాప్రభాకర్ ఆరోపించారు. బేగం పేట, కొండాపూర్, గొల్లపల్లి నందికంది గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో చింతా ప్రభాకర్ మాట్లాడుతూ మాజీ కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్లశ్రీనివాస్ చింత ప్రభాకర్ లు గ్రామాలలో పర్యటించి సర్పంచ్ అభ్యర్థులకు వచ్చిన గుర్తులను గుర్తు చేస్తూ గెలిపించాలని కోరారు. బేగం పేటలో జంగారి ఉమా, సాయి గౌడ్ కొండాపూర్ లో స్రవంతి, ఆమరేందర్‌రెడ్డి గొల్లపల్లి నాగేష్ నందికంది. కమలమ్మ, లనుబిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. . నందికంది గ్రామంలో ఎమ్మెల్యేచింతాప్రభాకర్ కు పలికిన స్వాగతానికి సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రచారం ర్యాలీ లాగలేదు విజయోత్సవ ర్యాలీ లాగ ఉందన్నారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ 2009 నుంచి నందికంది గ్రామ ప్రజలు నావెంటే ఉంటూ నాకు పెద్ద మేజారిటీ ఇస్తున్న మీకు శిరస్సు వంచి నమస్కారాలు చెప్పుతున్నానన్నారు. అన్ని వర్గా ప్రజలకు మాయ మాటలు చెప్పిన రేవంత్‌రెడ్డి సర్కార్ కు పంచాయతీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో టీఆఎస్‌జిఎస్ మాజీ అధ్యక్షుడు మామిళ్లరాజేందర్, చింత సాయినాథ్ ,కుందనరాజు ,కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రుక్కుద్దీన్ తదితరులున్నారు.

## గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

* పూజల హరికృష్ణ

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలే మా అభ్యర్థుల గెలుపుకు పునాది అని తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం రెట్టింపైందని, ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉందని,అభివృద్ధి,సంక్షేమం కావాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ అభ్యర్థి ఎస్ఎం శ్రీనివాస్,సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,నాయకులు నరేష్,కొత్త మహిపాల్‌రెడ్డి,కవిత,మహేందర్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

## మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ



ప్రజాపక్షం/మందమర్రి : మహిళలందరూ సింగరేణి సేవా సమితి అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింతాస్ ఆఫీస్‌లో బుధవారం జరిగిన 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు ఆమె కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తన చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు సమాజ సంక్షేమం పట్ల అపారమైన బాధ్యతతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలు, యువతీ యువకుల కోసం కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ కోర్సులు, కంప్యూటర్ ట్రైనింగ్, పోలీస్, ఆర్మీ రిక్రూట్మెంట్ కోచింగ్ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వస్తువులను హైదరాబాదులోని ఇంటర్నేషనల్ నాంపల్లి ఎగ్జిబిషన్‌లో విక్రయించే అవకాశాన్ని కల్పించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ శంకర్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మనీ, ట్రెజరర్ కవిత, సేవ సభ్యురాలు రజిత, సేవ కోఆర్డినేటర్ నెల్సన్, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు.

# రక్షణ ప్రమాణాలు ఉద్యోగులు, సంస్థ భవిష్యత్తుకు కీలకం

## జిఎం మునిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ సేఫ్టీ జిఎం సాయిబాబు



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా రక్షణ ప్రమాణాలు పాటించడం ఉద్యోగుల, సంస్థ భవిష్యత్తుకు ఎంతో కీలకమని శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్, కార్పొరేట్ సేఫ్టీ జిఎం సాయిబాబు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే5 గనిని బుధవారం వారు సందర్శించి గని కార్యకలాపాలను సమీక్షించారు.ఈ సందర్భంగా గని ప్లాన్ పరిశీలించి, బొగ్గు తీస్తున్న సీమ్ లలో అమలు చేస్తున్న రక్షణ చర్యలు, ప్రస్తుత భద్రతా ప్రమాణాలు, సాంకేతిక పరికరాల వినియోగం గురించి అధికారులతో చర్చించారు. అనంతరం ఏరియా జిఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ లో ఆర్కే5 గని రక్షణ విషయంలో ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రక్షణ పరికరాలను ధరిస్తూ బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యం 2,70,000 టన్నుల సాధన దిశగా వెళుతుందని చెప్పారు. కార్పొరేట్ సేఫ్టీ జిఎం మాట్లాడుతూ సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఇ) తప్పనిసరిగా ధరించాలని సూచించారు. గనుల్లో పని చేసే ప్రతి ఒక్కరూ సేఫ్టీ డ్రిల్స్, మాక్ డ్రిల్స్, గాస్ మానిటరింగ్ పరికరాల వినియోగం, రూట్ కాజ్ అనాలిసిస్, హజార్డ్ ఐడెంటిఫికేషన్ వంటి రక్షణ చర్యలను క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు. గనుల్లో వెంటిలేషన్ సిస్టమ్స్, సపోర్ట్ సిస్టమ్స్, డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్ వంటి అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శూన్య ప్రమాదాలను లక్ష్యంగా పెట్టుకొని ప్రతి విభాగం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ శ్రీధర్, మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, రక్షణాధికారి శివయ్య, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని అభ్యర్థులు కచ్చితంగా పాటించాలి

## ఎంపిడిఒ రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ




ప్రజాపక్షం/మందమర్రి : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డు సభ్యులు ఎన్నికల నియమావళిని, ఖర్చుల పరిమితులను ఖచ్చితంగా పాటించాలని ఎంపిడిఒ ఎన్ రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్ కుమార్ శర్మ, సిఐ శశిధర్ రెడ్డి సూచించారు. మందమర్రి మండలంలో బుధవారం అభ్యర్థులకు ఎన్నికల నియమాలు, ప్రవర్తనా నియమావళి, ఖర్చుల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాటించవలసిన నిబంధనలు, ప్రచార పద్ధతులు, నిధుల వినియోగంపై ఎన్నికల సంఘం నిర్దేశించిన పరిమితులను వివరించారు. ప్రతి ఖర్చును పారదర్శకంగా, సరైన ఆధారాలతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎలాంటి తప్పిదాలకు పాల్పడకుండా చట్టపరమైన మార్గాల్లో ఎన్నికల ప్రక్రియను నిర్వహించుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల గౌరవంతో శాంతియుత ఎన్నికలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఖర్చు నియంత్రణ ఆడిట్ అధికారి రమేష్ మాట్లాడుతూ అభ్యర్థులు సమర్పించవలసిన ఖర్చుల వివరాలు, బిల్లులు, రోజు వారీ లెక్కల నిర్వహణ అంశాలను వివరించారు.

# మహిళలు ఆర్థికంగా స్థిరపడి నలుగురికి ఉపాధి కల్పించాలి

## జిఎం మునిగంటి శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు ఉమారాణి




ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు అందించే ఉచిత వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడి నలుగురికి ఉపాధి కల్పించాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, సేవా సమితి అధ్యక్షురాలు ఉమారాణి అన్నారు. శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలోని సిఇఆర్ క్లబ్ లో బుధవారం జరిగిన 25వ సింగరేణి సేవా సమితి ఆవిర్భావ వేడుకల్లో వారు పాల్గొని టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాంపూర్ లో సింగరేణి సేవా సమితి ద్వారా అనేక మంది మహిళలు ఉచిత వృత్తి శిక్షణ కోర్సులను నేర్చుకుని తమ కాళ్ళ మీద తాము నిలబడడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను వృత్తి శిక్షణ కోర్సులను ప్రారంభించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరై మెలకువలను నేర్చుకోవాలని సూచించారు. కోర్సులను నేర్చుకోవడానికి మహిళలు ముందుకు వస్తే మరిన్ని నూతన కోర్సులను ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సీనియర్ పిఒ ఎస్ సురేందర్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులను

# ఆన్ డ్యూటీగా పరిగణించాలి



ప్రజాపక్షం /శ్రీరాంపూర్ : తెలంగాణ రాష్ట్ర స్థానిక సర్పంచ్ ఎన్నికల విధులలో పాల్గొనే సింగరేణి ఉద్యోగులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని ఐఎన్ టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం శ్రీరాంపూర్ లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. మారుమూల దూర ప్రాంతాలకు వెళ్లి ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సంస్థ ఉద్యోగులను ఆన్ డ్యూటీకి బదులుగా స్పెషల్ లీవ్ వర్తింపజేయడం బాధాకరమని పేర్కొన్నారు. లీవ్ అనేది ఉద్యోగి వ్యక్తిగత అవసరాల కోసం పనిచేయని రోజుల్లో వినియోగించుకునేది అని తెలిపారు. యాజమాన్యం స్వయంగా ఎన్నికల నిర్వహణ కోసం డ్యూటీపై పంపుతున్న ఉద్యోగులకు స్పెషల్ లీవ్ వర్తింపజేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఫలితంగా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు వార్షిక టోటల్ మాస్టర్స్‌లో పొందుపరచకపోవడం వల్ల ఆర్జిత లీవుల నష్టం, అలవెన్సులు, ప్రోత్సాహక ఇన్సెంటివ్ వంటి అనేక ప్రయోజనాలు నష్టపోతున్నారని వివరించారు.

# సర్పంచ్ అభ్యర్థి భరద్వాజ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



ప్రజాపక్షం/రెబ్బెన : రెబ్బెన గ్రామ సర్పంచ్ అభ్యర్థి దుర్గం భరద్వాజ్ తో పాటు 13 వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించుకొని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం రెబ్బెనలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సందర్భంగా ఆమె నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి, బొమ్మినేని అహల్య దేవి, మాజీ సర్పంచ్ కుందారపు శంకరమ్మ, మన్యం పద్మ, ఎలకటి పద్మ, పులకడం వరలక్ష్మి , వడ్లూరి కవిత, రాపర్తి అశోక్, కనగాల మాణిక్యరావు, బాబ్బా బాయ్, గోగర్ల రాజేష్, చీలుముల నర్సింలు, బొమ్మనేని శ్రీధర్, ఆదే హనుమంతు, కొట్రాంగి రామచందర్, మోర్లే నరసింహ, వినోద్ జైస్వాల్, రాజేశ్వర్, దుర్గరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

# మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు

## జిల్లా ఎస్‌పి నితికా పంత్



ప్రజాపక్షం /ఆసిఫాబాద్ : గురువారం నుండి జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిందని జిల్లా ఎస్పి నితికా పంత్ అన్నారు. సిర్పూర్ యు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు భద్రతా చర్యలను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, గుంపులుగా తిరగడం, ప్రలోభాలు లేదా బెదిరింపులకు తావు లేకుండా కట్టుదిట్టమైన పహారా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నందున నలుగురికి మించి వ్యక్తులు ఉండకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విద్యాసాగర్, ఎస్ఐ రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ రెసిడెన్షియల్‌లో జిజ్ఞాస ప్రయోగశాల



ప్రజాపక్షం /హాజీపూర్ : చందనాపూర్ లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిజ్ఞాస సంచార విజ్ఞాన ప్రయోగశాల నిర్వహించారు. బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో 4వ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు వివరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు, శరీర అవయవాలు, వివిధ రకాల నమూనాల గురించి విద్యార్థులకు విపులంగా తెలియజేశారు. జిజ్ఞాస సంచార ప్రయోగశాల గైడ్ టీచర్లు లక్ష్మణ్, సంపత్ విద్యార్థులను అభినందించి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమం ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. లక్ష్మణ్, సంపత్, సంతోష్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.